# టీ బ్రేక్



హాస్య కథలు

డా॥ మంతెన సూర్యనారాయణరాజు

# కథాక్రమం బెట్టిదనిన...


| | |
|---|---|
| 1. తల్లి గాలి | 1 |
| 2. తప్పు చేసి చిప్పకూడు | 8 |
| 3. వాలి! వాలి!! వాలి!!! | 15 |
| 4. అప్పారావుకి ఆకలేసింది | 21 |
| 5. హుంతో...! | 24 |
| 6. అ(కు)క్క మొగుడు | 31 |
| 7. ట్రై కోటిల్లో.... | 37 |
| 8. టీబ్రేక్ కథ | 42 |
| 9. పూనకం | 48 |
| 10. బావతో భామాకలాపం | 53 |
| 11. శతభస్మ సుందరుడు | 59 |
| 12. చరిత్రకెక్కని చేదు నిజం | 66 |
| 13. గుంపులో గోవిందమ్మతో.... | 68 |
| 14. మారాల్సింది ఎవరు ?! | 74 |
| 15. లవ్వొక్కింతయు లేదు.... | 82 |
| 16. చంద్రజాలం | 89 |
| 17. పటేల్‌గాడు పట్నం అచ్చిందు | 96 |
| 18. చిత్రం విచిత్రం | 102 |
| 19. ఖుషీతో ఆస్తి నాశనమ్ | 108 |
| 20. చుట్టుకుదురు | 111 |
| 21. ఎవరు తక్కువ తిన్నారు.... | 118 |
| 22. ఇంటిపేరు తంటా... | 124 |
| 23. గాలం | 129 |
| 24. సౌందర్య స్పృహ | 132 |

# 1. తల్లి గాలి

ఎవరి పెళ్ళికో వెళ్ళి అక్కడ పెళ్లికూతురి వెనక నిలబడిన పచ్చటి పసిమి రంగు ఛాయతో మిస మిసలాడిపోయే కన్యకామణి ఉంగరాల ముంగురులతో రతీదేవి వంటి కుందనపు బొమ్మ భాగ్యలక్ష్మిని పంచముఖి చూసాడు. ఆ యిద్దరి తొలి చూపులూ తోరణాలై నిలుస్తాయని అతను ఊహించలేదు. అందుకు కారణం అదే పెళ్ళికొచ్చి అతనిని తన కూతురు భాగ్యాన్ని గమనించిన అమెరిక్క సంసారికి ఎక్కువ, ఆఫీసరుకి తక్కువైన జాణ. ఎలాగైతే మాటలు కలిపి మనువు కుదిర్చింది. పంచముఖి అత్త పేరు ఎంత చెప్పుకున్నా అబ్బో చాలా తక్కువే! అయితే కనీ వినీ ఎరుగనంత కొత్తదే గాని ఆలోచించినట్లైతే చిత్రంగా అనిపిస్తుంది. అసలది పేరంటే పేరా! సువిశాల దేశానికి ప్రతీకగా పెట్టుకున్న పేరు, అమెరిక్క అంటే అమెరికా కాదండోయ్! దాని మీద పంచముఖి నామ విజ్ఞానం తెలిసిన ఓ అజ్ఞానిని కలిసి వివరాలు విచారించాడు కూడా. ఆమె తల్లికి అమెరికా సంయుక్త రాష్ట్రాలంటే అప్పట్లో అపారమైన ప్రేమ. ఆమెరిక్క తల్లి పేరు కూడా చిత్రమైందే! ఆమె పేరు సూరి. మరీ మగ పేరులా అనిపిస్తోందని అంతా "సూరక్క" అని పిలిచేవారు. సూరక్క అంటే భాగ్యలక్ష్మి అమ్మమ్మ. చాలాకాలం మునిస్పల్ గరల్స్ హైస్కూలులో సోషల్ బి.ఎడ్గా పనిచేసి రిటైరయ్యింది మహాతల్లి తొంబైయేళ్ళు బతికింది.

ఆవిడ పుట్టాక ఇండియాలో అందునా మన దక్షిణాదియైన కోస్తా ప్రాంతంలో 130 చిన్నా, పెద్దా గాలి వానలు వచ్చాయని, తానవి చూసానని సూరక్క చెబుతుండేది. తల్లిని మించినది కూతురు అమెరిక్క. ఆవిడేనండి పంచముఖి అత్తగారు. అన్నట్టు పంచముఖి గురించిన భోగట్టా మనం చెప్పుకోవాలిగా మరి. అతనొక అమాయక ప్రాణేంకాదనుకోండి. వాళ్ళ నాన్న ఇంటి పేరు శ్రీ గ్రంధం వారు. అందుచేత కొడుక్కి శ్రీగంధం పంచముఖి ఆంజనేయ ప్రసాద్ అని నామకరణం చేసాడు. కాలక్రమంలో అంత పెద్దపేరు పిలిచే ఓపిక లేక అంతా 'పంచముఖి' అనే షార్టు నేమ్తో పిలవడం మొదలెట్టారు. తనేమో పెళ్ళాన్ని భాగ్యలక్ష్మి అనే పూర్తి పేరుతో పిలవకుండా ఆమె తన భాగ్యంగా భావించి సింపుల్గా 'భాగ్యం' అనేవాడు. ఆ పిలుపుతో ఆమె ఆనందంతో పరవశించిపోయేది.

❖❖❖❖❖❖

తెల్లవారుతుండగా పంచముఖి ఇంట్లోసెల్ రింగయ్యింది.“భాగ్యం ఎవరో పొద్దున్నే సెల్ లిఫ్టు చెయ్యి” అన్నాడు. లేచి వెళ్ళి భాగ్యలక్ష్మి సెల్ గ్రీన్ బటన్ నొక్కింది. “హలో... అమ్మా! ఆ... నేనే...ఏవిటి విషయం ? ఇంత పొద్దున్నే చేసావు ఫోను. నువ్విక్కడికి రావాలనుకుంటున్నావా! అదేవిటి మొన్ననేగా వెళ్ళింది. మళ్ళీ ఇంత అర్జెంటుగా రావడానికి కారణం. అది కాదమ్మా అంత దూరం నుంచి చీటికీ మాటికీ నువ్వు వస్తూపోవడమంటే బోలెడు డబ్బు ఖర్చు కావట్లే!” అంది భాగ్యలక్ష్మి. పంచముఖి కంగారుగా ముసుగు తీసి, లేచి అమ్మో! యమర్జెంటుగా ఈ అమెరిక్క అత్త ఇక్కడికి దిగబడిందంటే తొందరగా పోదు. పొద్దున్నే మేం తాగే ఫిల్టర్ కాఫీ తాగదు. బ్రూ, నెస్‌కేఫే తప్పితే మరోటి ముట్టదు. మేం తినే బియ్యం తినదు. గిద్దమసూరి తెప్పించమంటుది. పెళ్ళైన కొత్తలో అయితే ల్యాండ్ ఫోన్ మాట్లాడినప్పుడు బోలెడు బిల్లు కట్టాల్సి వస్తుండేది. అది పీకించి మంచి పనిచేసాడు అల్లుడు అయినా ఈమె వచ్చినప్పుడల్లా కూతురు ఇంటి దగ్గర ఉన్నన్ని రోజులూ గొంతెమ్మ కోరికలు కోరుతూ కొంపగుల్ల చేస్తుంది.

ఇప్పుడింక ఉపేక్షించి లాభంలేదు. తన భార్యను తీసుకుని తమ ఊరెళ్ళిపోతున్నట్లు డ్రామా ఆడి తప్పించుకుందామని భాగ్యం దగ్గర సెల్ అందుకున్నాడు పంచముఖి. “ఆ అత్తమ్మ గారూ ! నేను మీ అలుణ్ణి శ్రీగ్రంథం పంచముఖి ఆంజనేయప్రసాదుని. ఇప్పటిదాకా బాగానే ఉన్నాను. మీరొస్తానంటున్నారు అందుకే ఇప్పట్నుంచీ గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. (అని నెమ్మదిగా అన్న తర్వాత) అన్నట్టు మీకు తెలియదల్లే ఉంది. మా పిన్ని కూతూరు పెద్దమనిషయ్యింది. అదీ గాక మా చెల్లెల్ని చూసుకోవడానికి ఎల్లుండి పెళ్ళి వారొస్తున్నారు. మీరు మరోలా అనుకోవద్దు. తప్పనిసరై నేను భాగ్యం అర్జెంటుగా మాఊరు బయల్దేరి పోతున్నాం! ఆఫీసా! వెధవది దానిదేముంది. అయితే నాలుగు రోజులు సెలవు గీకేస్తాను. అంతేగాని మా పిన్ని కూతురింకోసారి పెద్దమనిషి కాదుగా! దానికి మీ అమ్మాయి అదే మన భాగ్యం తప్పక వెళ్ళాలని ఒకటే సతాయిస్తోందంటే నమ్మండి. మీకంతగా ఆయాసం ఎక్కువగా వున్నట్లయితే విజయవాడలో మీ చెల్లాయి ఉందిగా అక్కడుండి చూపించుకుందురూ! దిక్కుమాలిన హైదరాబాదంటే మీకు రైలుకైనా, బస్సుకైనా రిజర్వేషన్ దొరకాలిగా! పైగా బందులు, భారీ వర్షాలు, ట్రాఫిక్ జాములతో ఇక్కడికి ప్రయాణమంటే నరకం కనిపిస్తుంది” అంటూ ఎంతో దండకం చదివాడు. అవతల అమెరిక్కగారు సైలెంటైపోయి ఫోన్‌కట్ చేయడం జరగింది. హమ్మయ్య అనుకున్నాడు పంచముఖి. భార్యతో భాగ్యం మీ అమ్మగారిక్కడికొస్తోందంటే నాకెందుకో ప్రతీసారి బేజారైపోతున్నదనుకో!” అన్నాడు.

భాగ్యలక్ష్మి అందుకుంటూ “మీరు మా అమ్మను సరిగా అర్థం చేసుకోరు. నేనొక్కగానొక్క కూతుర్ని తనకు. అందుకే తన నన్ను చూడకుండా ఒక్కక్షణమైనా ఉండలేదు”

# 5. హుంతో...!

అడ్డమైనవాణ్ణీ గుడ్డిగానమ్మేసి జరిగింది మోసం అని గ్రహించడానికి, అర్థం చేసుకోడానికి కొన్ని సెకన్లు నిమిషాలు, గంటలు కూడా పట్టొచ్చు. ఆ మోసాన్ని జీర్ణించుకోవడానికి, స్నేహంపేరుతో కొట్టిన టోకరాని మరిచిపోవడానికి ఒకజీవితకాలం సరిపోక పోవచ్చు. ఇంతకీ నమ్మసఖ్యంగాని ఆకథాకమామీషూ ఏవిటో మనం చెప్పుకు తీరాల్సిందేమరి. లోకంలో శకునిలా జూదాల్లో మోసం చేసే వాళ్లున్నట్లే ఇంకోరకం మోసగాళ్లు ఆయారంగాలలో ఉండకమానరు. అసలు ఈ జగత్తే కలుషాలకు, మోసాలకు నెలవై వర్ధిల్లుతోంది. నక్కపల్లి నానాజీ రావు ఎక్కడో మారు మూల పల్లెటూరు నుండి భాగ్యనగరానికి వలస వచ్చిన వలసపక్షి, పరాన్నభుక్కు. అలాగని పూటకు ఠికాణాలేని అణాకానీగాడు మాత్రంకాదు. అక్క మొగుడు అప్పారావు రమ్మంటే, నానాజీ తండ్రి అకాలమరణానికి గురికావడంవల్ల తల్లి తంబళ్లపెద్దితో బాటు బావింటికి అరణంగా వచ్చిన బడుద్ధాయ్! నేటి నిజం ఏకరువు పెట్టాలంటే రైతుబిడ్డలకు ఆరుగాలం కాలం అనేది ఎంతో విలువైన దన్నది నిర్వివాదాంశం. ఈమధ్య పల్లె జనాలు చాలామంది సుఖం మరిగి, పొలాలు కౌలుకి, చేపల చెరువులు, రొయ్యల చెరువులు తవ్వుకో గలందులకో లీజులకిచ్చుకోవడం ప్రారంభించారు.

ఆ లీజులద్వారా వచ్చిన సొమ్ముతో కూర్చుని తిని కాలక్షేపం చేసే పనిలో పడ్డారు. అటువంటి బాధ్యతా రహిత కుటుంబానికి చెందిన పొట్టిబుడంకాయ్ నానాజీరావు. ముఖ్య విషయం ఇక్కడ ఇంకోటుంది. అదేమంటే నానాజీ తల్లి తంబళ్ల పెద్ది ఒకఫోర్ట్వంటీ లేడీ. తల్లి కన్నా దరిద్రుడు తుంటరి నానాజీరావు. వీడు స్వంత ఊళ్లో తండ్రిచాటుబిడ్డగా పెరగలేదు. ఊళ్లోవరికుప్పలు తగలెట్టడం, గడ్డిమేట్లు అంటించడం ఒకటేవిటి ఏన్నో తుంటరిపనులు చేస్తూనే వుండేవాడు. పనిలేని మంగలి పిల్లితలగొరిగాడన్నట్లు వుండేది అక్కడ వీడివరస. ఇప్పుడు సిటీ కొచ్చాక సీక్రెట్‌గా అమ్మాయిలకు సైట్‌కొట్టడం. అర్థరాత్రివరకూ మిడ్‌నైట్ మసాలాలు చూడటం పబ్బుల్లో తైతక్కలాడటం, క్లబ్బుల్లో చీట్లపేక ఆడటం చేయడం మొదలెట్టాడు. కొడుకు నానాజీరావు ఎన్నివెధవ పనులు చేసినా తల్లి తంబళ్లపెద్ది వెనకేసుకొస్తుంది. బావ అప్పారావు నానాజీ పెళ్లం తమ్ముడు గనుక బావమరిదిని ఎటూమందలించలేని పరిస్థితి. కాలం ఎప్పుడూ ఒకతీరుగా నడవదుగదా!

వంటిమీదికి ఇరవై ఐదు ఏళ్లు వచ్చి పడ్డా నక్కపల్లి నానాజీరావుకి పిల్లనిస్తానని

వచ్చిన నాథుడు ఒక్కడు కనిపించలేదు. ఏ ఆడపిల్ల తండ్రైనా అల్లుడు గుణవంతుడు, ప్రయోజకుడు లేక మంచి ఉద్యోగి అయితే పిల్లనిస్తానని ముందుకొస్తాడుగాని, గాలితిరుగుళ్లు తిరిగే అడ్డగాడిదకు కట్టబెట్టి ఊరుకో లేడుకదా! ఎంతైనా ఉప్పు, కారం తినే మనుష్యులు కాబట్టి పాతికేళ్ల పైచిలుకు గల నానాజీరావు వయసులోవున్న ఆడపిల్లల్ని ఆటపట్టిస్తుండేవాడు. రోజూ ఒకచోటే ఈవ్‌టీజింగ్ చేస్తున్నవైనం కనిపెట్టి పెద్దాళ్లు కొందరు అబ్బాయ్ నీకిది పద్ధతికాదని నచ్చచెప్పారు. ఆ పెద్దాళ్ల మాటలు నానాజీ చెవికెక్కకపోవడంతో, ఆ పిల్లతండ్రికి నానాజీరావు అల్లరి గురించి చెప్పింది. ఆ పిల్లతండ్రి బాబూ నువ్వు మా ఇంటికిరా! విషయం ఏమన్నా ఉంటే మాట్లాడదాం అన్నాడు. తీరా ఇంట్లోకెళ్లగానే నానాజీకి దేహశుద్ధి చేసేసాడు. పైపెచ్చు వెళ్లి నీ దిక్కున్నచోట చెప్పుకో అని ఇంట్లోంచి బైటికి నానాజీరావుని గెంటేసాడు. కొన్నాళ్లు వీధిముఖం చూడకుండా నానాజీ బుద్ధిగా ఇంటిపట్టునే ఉండిపోయాడు. పైగా ఇంత జరిగాక వెంటనే ఏ ముఖం పెట్టుకుని వీధిలోకి వెళ్లగలడు. వెళ్లినా అదివరలోలా తిరగలేడుగదా!

గాలి తిరుగుళ్లు తిరగకూడదని నక్కపల్లి నానాజీరావు డిగ్నిటీ మెయిన్‌టెయిన్ చెయ్యాలని తల్లి తంబళ్ల పెద్దితో నాకు హీరోహోండా బైక్‌కొనిపెట్టమని గారాలు పోయాడు. ఆమె అల్లుడు అప్పారావుకి పురమాయించి హీరోహోండా షోరూంకి తీసికెళ్లిమని చెప్పి ఏభైవేలపైచిలుకు పెట్టి కొడుక్కి బండికొనిపించింది. పంటతాలూకు తమ సొమ్మురాగానే అల్లుడికి ఆ సొమ్ము అణాపైసలతో ఇచ్చేసింది. కొత్తహీరోహోండా స్ప్లెండర్ మీద చిన్నసైజు సీరియల్ (టి.వి.) హీరోలాగ ఒకరిద్దరు కొంటె కుర్రాళ్లనేసుకుని తిరగసాగాడు. పోకిరీపనులు చేస్తూ కొన్ని కొత్తగొడవలు పెట్టుకుని కాలక్షేపం చేస్తుండేవాడు నక్కపల్లి నానాజీ. ఈ మధ్య కాస్ట్లీ వ్యక్తులతో బైక్ వున్నవాళ్లతో తిరగడం ఎక్కువచేసాడు. నాలుగురోజులుగా నానాజీరావుకి తెలుసున్న ఇంటర్‌నెట్ ఓనర్ విరాట్‌రూప్ నెట్‌కివెళ్లడం ప్రారంభించాడు. అక్కడే ఆన్‌లైన్‌స్నేహాలు, డేటింగులు చేస్తూ కురక్రుంకలతో స్నేహాన్ని సాగించాడు. అదే సమయంలో వరసగా రెండు రోజులుగా ఇంటర్‌నెట్ కొస్తున్న కొత్తవ్యక్తి జటాధర్ ప్రసాద్‌తో నానాజీరావుకి దోస్తీకలిసింది. జోగీజోగీరాసుకుంటే బూడిదరాలిందన్నట్లు నాలుగురోజులు ఆ ఇద్దరూ కలిసి తిరిగేటప్పటికి ఒకరంటే ఒకరు పడిచచ్చేలా జీడికి నువ్వులు అతుక్కున్నట్లు అతుక్కుపోయారు.

జటాధర్ ప్రసాద్ నానాజీరావులు కొత్తబైక్ మీద చెడతిరగసాగారు. నానాజీతో జటాధర్ నేను లక్షరూపాయలెట్టి జడ్.ఎమ్.ఆర్. తీసుకుంటానని కోతలు కోసాడు. అదెంతభాగ్యం ఆషోరూమ్ ఓనర్ నాకు మాబావకు బాగా తెలుసు రేపే వెళదాం సరేనా అన్నాడు నానాజీరావు. అయితే రేపు పదిన్నర, పదకొండు గంటలకు నెట్ దగ్గరకు నువ్వొస్తే కలిసి పోదాం అన్నాడు జటాధర్ ప్రసాద్. అనుమానంతో విరాట్‌రూప్ “ ఉరేయ్ నానాజీ

# 8. టీబ్రేక్ కథ

వయస్సుకు మించిన శరీరం పెరిగిపోయి సారూప్య పద్దెనిమిదేళ్లు వస్తేగాని పుష్పవతి కాలేదు. సారూప్య తల్లి వసంతలక్ష్మి కూతురు పదిహేను ఏళ్లకే ఆడపిల్లలెందరో పెద్ద మనిషై పోతున్నారు. ఇదిచూస్తే గున్న ఏనుగులా ఇంకా సమర్తాడలేదని భయపడేది. ఇప్పటికైనా కూతురికి పెండ్లి చేసే అవకాశం కలిగినందుకు ఎంతో ఆనందించింది. వసంత రంగారావు దంపతులకు ఒక్కగా నొక్క కూతురు సారూప్యే తప్ప మరి సంతానం కలుగలేదు. వసంతలక్ష్మి స్వంత చెల్లెలు సుచరిత అత్త వారిల్లు కూడా అదే ఊరు కావడంతో ఆ ఇద్దరూ ఒకరింటికి ఒకళ్లు వస్తూపోతూ ఉండటం పరిపాటయ్యింది. శనివారం ఒకరోజు ఖాళీ దొరికితే అక్కగారింటికొచ్చింది సుచరిత. కాలేజీలో చదివే సారూప్యను గమనించినట్లుంది. అక్కగారైన వసంతతో “అక్కా. మీ సారూప్య అదేవిటే పెద్దాపేరక్కలా అంతలా వళ్లు పెంచేసింది. మరీఅంత లావుగావుంటే ఆడపిల్ల మోటుగా ఆనదూ. రేపు పెండ్లివారి ముందు” అంది. “అదేవిటే డైటింగ్ గాని చేయించ మంటావా!” అని అడిగింది వసంతలక్ష్మి.

“నామాట విని డైటింగ్ చేయిస్తే మంచిదే ననుకో! ముందు దాని వళ్లు తగ్గడానికి సారూప్యకి రోజూ గ్రీన్ టీ తాగించడం అలవాటు చెయ్యి. పదికప్పుల దాకా ఆ టీ తాగొచ్చు. అలాగని పదిసార్లూ తాగించక్కర్లే! దానికి హితవైనన్నిసార్లైన కనీసం తాగించు. లేకపోతే దీనికి వయసు పెరగకుండానే వళ్లుబలుపు మరింత కావచ్చు. పైగా రేపు పెళ్లైయ్యాక ఈ శరీరం తగ్గకపోతే అన్నింటికీ ఇబ్బందే! పిల్లలు పుట్టాక మరింత పెరిగిపోయే అవకాశం ఉంది. అప్పుడు దీని పరిస్థితి ఆ మగాడి పరిస్థితి ఎలాగుంటుందో ఊహించుకోవాలంటనే భయంగా ఉంది. మా పిల్ల శ్రీజను చూడు. దానికిప్పుడు 17 సంవత్సరాలు. ఎంత స్లిమ్‌గా 15 ఏళ్ళదానిలాగే ఇంకా చిన్న పిల్లలానే అగుపిస్తుంది. అది రోజూ గంట యోగా చేస్తుంది. ఇంకా ఏదేదో మెడిటేషన్‌నంటుంది, డంబుల్స్ ఎత్తుతానంటూ ఏవేవో చెబుతుంది. అన్నట్టు పక్కింటి వాళ్ల ఇంట్లో ట్రెడిల్‌మిల్ పై అప్పుడప్పుడు నడుస్తూ శరీరం పట్ల చాలా శ్రద్ధ కనపరుస్తుంది” అంటూ ఎన్నో ముచ్చట్లు చెప్పుకొచ్చింది.

వసంత లక్ష్మికి చెల్లెలు సుచరిత చెప్పిన మాటలన్నీ ఆలకించాక, మనస్సు కూతురి శరీరాన్ని తల్చుకుని కొద్దిగా మూగవేదనకి గురైయ్యింది. “అవునే సుచరితా! నేను మా అమ్మాయిని సరిగా గమనించడం లేదే! అంత లావుగా భయంకరంగా తయారైందా! ఏదో మాకున్నంతలో పౌష్ఠికాహారం తింటుంది. డిగ్రీ చదువు కుంటోందిగా అది కాగానే దానికి పెళ్లి చేసేద్దామనే అనుకుంటున్నాం! మీ బావగారు దాన్ని మరీ చిన్న పిల్లగానే చూస్తారు. మనపిల్ల లావుగా బండగా ఉందన్న మాటే అన్న పాపాన పోలేదు” అంది. “బాగుందక్కా! కాకిపిల్ల కాకికి ముద్దని... ఆయన అలా అనడంలో తప్పులేదు” అంది వసంత తిరిగి “ఒక్కగానొక్క కూతురు కదే మాకు. అదంటే ఆయనకు పంచ ప్రాణాలూను. ఏంచెబుదామన్నా వినిపించుకోరు. అదింకా చిన్నపిల్లని సమర్థిస్తూంటారు”అంది వసంత. “అక్కా నువ్వేం అనుకోనంటే నేనోమాట చెబుతా! ఇలా అంటున్నానని నువ్వసలు బాధపడకూడదు. మా ఆయన తరచు ఓ మాట అంటూ ఉంటాడు. దున్నపోతుకు అన్నగారిలా ఉందని లావుపాటాళ్లని తెగ గేలి చేస్తుంటారు” అని ఆగింది.

అప్పటికే వసంతలక్ష్మి ముఖంలో ఫీలింగ్స్ మారిపోతున్నాయి. ఉండ బట్టలేక సుచరితతో “మరిది విశ్వం దాన్ని అంత మాటన్నారా! నేను నమ్మలేకుండా ఉన్నాను”అంది. “అబ్బా! అక్కా! అదికాదే ఆయన లావుగా వున్న ఆడ మగ పిల్లలెవర్నైనా అలా పోల్చి ఆటపట్టిస్తూ ఉంటాడు. అంతేగాని నీ కూతురు సారూప్యని ఎందుకంటారు. నాకు పిల్ల పెద్దది. తర్వాత పుట్టిన వాళ్లిద్దరూ కుర్రకుంకలే కదా! వాళ్లు ఎలాగూ ఆయనలా బక్క పల్చగా ఉంటారు. సరే నేవస్తా! ఏదీ మన సారూప్య కనిపించదే! కాలేజీకి వెళ్లిపోయిందా! అన్నట్టు మీ పిల్ల ముఖం మీద అలా భీభత్సంగా మొటిమలు వచ్చేసాయేవిటే? అందమైన దాని ముఖం అందాన్ని అవి మందగించేసేస్తున్నాయి ఏమంటావు?” అంటూ ఆగింది. తనలో తాను వసంతలక్ష్మి తన ఏకైక పుత్రికారత్నాన్ని సారూప్యని సుచరిత వీళ్లంతా ఇలా ఆడిపోసుకుంటున్నారేవిటబ్బా అంటూ నొచ్చుకుంది. ఆ సమయంలో చెల్లెల్నీ దూరపు చుట్టంగానే భావించింది.

తిరిగి తానే సుచరితతో “చెల్లీ! భారీ శరీరం మాట అటుంచు. దానికి అసలు ఇబ్బంది ఇంకోటుందే! దాని పాదాలకి పగుళ్లొచ్చి చాలా కాలంగా బాధ పడుతున్నదే! అది వరకు మన నాన్నగారికి పాదాలలో దీనికిలాగే పగుళ్లు ఇంకా ఎక్కువగా ఉండేవి. ఆయన మొండిమనిషి కాబట్టి లెక్క చేసేవారుకాదు. ఇదా ఆడపిల్ల, చెప్పుకోలేని, ఎవరికీ చూపెట్టలేని బాధ దీనిది. అవెలా పోతాయే?”అని అడిగింది. అలా అడిగావు బాగుంది. ముందుగా మొటిమలు మాయమవ్వాలంటే నేను చెప్పినట్టు చెయ్యి. ఇది చాలా సున్నితమైన పరిష్కారం. కొద్దిగా టీ డికాక్షన్‌లో దూదిని ముంచి (సర్జికల్ కాటన్) మెల్లగా ముఖం మంతా రాసుకోవాలే! ఆరిపోయాకా తర్వాత ముఖాన్ని చల్లని నీటితో కడిగేసుకుంటూ చాలా రోజులు చేస్తే అవే

# 11. శతభస్మ సుందరుడు

"వా....వా...వా....' అంటూ సుందర్రావు గుక్కపట్టి ఏడుస్తున్నాడు. అతగాడు పుట్టినప్పుడే తన ఏడుపేదో తానేడిస్తే పరవాలేదు ప్రాణం ఉందని సరిపెట్టుకోవచ్చు.కాని అదేం కాదే! వాడి సుందరమైన మనసుకు మేకప్ వేసుకునే సౌలభ్యం లేకపోయిందేనని ఎక్కడైనా ఎప్పుడైనా ఇటువంటి విడ్డూరం విన్నారా! కన్నారా! వాళ్ల వదిన పూర్ణ ధుమధులాడుతూ సుందరం దగ్గరకొచ్చింది. విషయం అడిగి తెలుసుకుని నెత్తీ నోరూ కొట్టుకుంది. సుందర్రావు అద్దం ముందు తన ప్రతిబింబానికి తానే కటింగ్ కొడ్తూ దర్శమిచ్చాడు. పూర్ణ ఆ పిచ్చి చేష్టలు భరించలేక భృకిటి ముడి వేస్తూ "మరిదీ! సుందరం నీకిదేం పొయ్యేకాలం.మనసుకి మేకప్ వేసుకునే అవకాశం కావాలని బాధపడ్తున్నావా! నీకు మతిగాని చలించలేదు గదా!" అంది.

వదిన గారి చీర కొంగు తన చేతిలోకి తీసుకోబోతే పూర్ణ అతగాడి చేతి మీద ఒక్కటి కొట్టి ఆపింది. ఇంకా చిన్న పిల్లాడికి మల్లే నా కొంగు పట్టుకుంటావే" అంటూ గుడ్లురిమింది. మా ఆవిడ కొంగు పట్టుకుంటే అది తిడుతుంది. కొట్టినంత పని చేస్తుంది. నువ్వే తల్లిలా ఆదరిస్తావు. అర్థం చేసుకుని తోచింది చెబుతావని" అన్నాడు అమాయకంగా సుందరం. పాపం పూర్ణ ఎంతైనా ఆడదికదా! మరిది మాటలకు చలించిపోయింది. "మానాయనే! నాకు పిల్లలు లేకపోయినా నువ్వే నాకు బిడ్డ అనుకుంటున్నాను. అమాయకుడిలా అగుపిస్తావెప్పుడూ నువ్వు నా కంటికి" అంది. ఐదు వేళ్ళు పూర్ణకు చూపుతూ అర్థోక్తితో రూపీస్ అన్నాడు. వెంటనే "ఏవిటీ ఐదు రూపాయలా! ఏభైయ్యా! ఐదొందలా.....చచ్చే చావొచ్చింది నీతో". ఐదువందలే కావాలి అన్నట్లు వినిపించీ వినిపించినట్లు చెప్పాడు. ఉండు అని చెప్పి లోనికెళ్ళి భర్త జేబులో ఐదు వందలు నోటు తీసి తెచ్చి సుందర్రావు చేతిలో పెట్టింది. అక్కణ్ణుంచి ఈల వేసుకుంటూ సుందర్రావు వెళ్ళిపోతుంటే అతని భార్య రాగిణి గమనించి ఆగమన్నట్టు సైగ చేసింది.

రాగిణి భర్తని చూసి కళ్ళెగరేస్తూ ఆ డబ్బెందుకు తీసుకున్నట్లు అని అడిగింది. ఖర్చులకు అవసరమని మా వదినను అడిగాను, నా యిష్టం అన్నాడు. రాగిణి ఐదు వందల నోటు భర్త దగ్గర్నుంచి లాక్కుంటూ "ఇందులో నాకో వంద కావాలి. నేనూ అత్తయ్యా

సిన్మాకెళ్ళాలనుకుంటున్నాం!"అంటూ విషయం బైట పెట్టింది. మరి నేనూ అన్నట్లు సుందర్రావు భార్యను సైగలతో ప్రశ్నించాడు. "మహానుభావా! మార్తండ తేజా! తమరు మాకూడా వస్తే ఆ థియేటర్‌కి ఏదో ఉపద్రవం వచ్చి కూలి పోతుంది. మనదసలే భస్మహస్తం. ఐరన్‌లెగ్, ఐరెన్‌టంగ్, పైగా శతభస్మసుందరిడిగా మీరెలాగూ గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుల్లోకి ఎక్కబోతున్నారుగా! మీరిచ్చిన వందతో ఓ అరిష్టం జరగడం నా కిష్టం లేదు. ఇంద మీ ఐదు వందల నోటు. ఇక తమరు బయల్దేరండి" అని దాన్ని భర్త జేబులో పెట్టేసింది. సుందర్రావు ఆనందంగా "అయ్యో మా రాగిణి మంచి బాలిక. దానిని చేయకూడదు ఇంక తేలిక" అంటూ ఒక ప్రాస డైలాగు కొట్టి వెళ్ళిపోయాడు.

కర్మ కర్మ బాలికేవిటి నేను ఈయన భార్యనైతే అంటూ నెత్తి కొట్టుకుంది రాగిణి. ఆ వెళ్ళడం పార్కుకి వెళ్ళాడు సుందరం. బోట్ షికారు చేయాలని బుద్ధి పుట్టి అక్కడికి వెళ్ళాడు. జనం సరిపోయినందు వల్ల అది బయల్దేరబోతుండగా దానిని చేతితో పట్టి ఆపుతూ నేనూ టిక్కెట్టు కొని ఎక్కుతా అని అడిగితే టిక్కెట్లు అమ్మేవాడు కుదరదు అన్నాడు. వెంటనే ఆ బోట్‌ని గట్టిగా బలంగా నీటిలోకి తోసేశాడు సుందర్రావు. ముందు అతగాడొస్తానంటే తెలిసిన వాళ్ళు ఏదైనా చెడ్డ జరగవచ్చునని దిగిపోతామన్నారు. బోటు నడిపే వాడు చుక్కాని దగ్గర నిల్చుండి తెడ్డు వెయ్యడం మరచిపోయి ఆదమరిచి ఏదో ఆలోచిస్తున్నాడేమో అది అటూ యిటూ వరిగినట్టే వరిగి తిరగబడిపోయంది. ఎక్కిన ఆడా మగా అందరి బట్టలూ తడిసి ముద్దయ్యాయి. ప్రాణభయంతో ఎక్కిన వాళ్లంతా కేకలు పెట్టారు. ఒకరిద్దరి పరిస్థితి చావు బతుకుల మధ్య ఊగిసలాడుతోంది. కొందరు ఈతవచ్చిన వాళ్ళు ఆడా మగా ఈదుకుంటూ వచ్చి ఒడ్డున జేరారు. ఆ సరస్సు లోతు ఎక్కువ కావడం వల్ల మునిగే వాళ్ళను ప్రయాసకోర్చి ఒడ్డుకు లాక్కొచ్చే ప్రయత్నం కొనసాగించారు కొందరు గజ ఈతగాళ్ళు.

❖❖❖❖❖❖

కొంత మంది స్నేహితులు కలిసి ఆదివారం సెలవురోజని పిక్నిక్ ఎరేంజ్ చేసుకున్నారు. మారుతీ వేన్‌లో వెళ్తూ అందులో ఒకడు మన సుందరాన్ని చూసి ఉండబట్టలేక 'హాయ్! అంటూ విష్ చేసి పిక్నిక్‌కి వెళ్తున్నాం వస్తావా! అని పిలిచాడు. పిల్చిన వాడి పక్కనున్నవాడు చేత్తో పొడుస్తూ "నీకు మనం జాగ్రత్తగా వెళ్ళిరావడం ఇష్టం లేదా ఏం! అసలే వాడి చూపులు పడితే ఏదైనా భస్మం అయిపోతుంది. ఖాళీ లేదని ఏదో వంక పెట్టి రావద్దని చెప్పు అని ఒత్తిడి చేశాడు. ఈలోగా సుందర్రావు మారుతీవేన్ తాకడం వెళ్ళే వాళ్ళని విష్ చెయ్యడం జరిగిపోయింది. ఆ కుర్రాడు మళ్ళీ ఖాళీ లేదని ఏ ముహూర్తంలో సుందరంతో చెప్పాడో సరిగ్గా ఆవేన్ రెండు కిలో మీటర్లు వెళ్ళి బ్రేక్ ఫెయిలై చెట్టుకు గుద్దుకుంది. అనుకున్నంత సేపు పట్టలేదు రా బాబూ అంటూ గోల గోల చేశారు అందులోని కుర్రకారు. నలుగురికి

# 13. గుంపులో గోవిందమ్మతో...

నువ్వులక్ష చెప్పవయ్యా నీలాచలం. నేను ఆ అమ్మాయిని మన.... సారా ఇష్టపడుతున్నాను. అసలు పెళ్లంటూ చేసుకుంటే ఆమెనే చేసుకుంటాను. నీకేవిటట అభ్యంతరం"అన్నాడు నిరీక్షణరావు. గుటకలు మింగుతూ నీలాచలం "మిత్రమా నీ బాగుకోరి చెబుతున్నాను. ముచ్చటపడి సరదా తీర్చుకున్నా ఆ తర్వాత నువ్వు సంసారానికి పనికిరాకుండాపోతావ్! ఇట్టాంటి వాళ్ళు ఎంతో మంది జీవితాల్లో తారసపడతారు. కాల్చేసిన సిగరెట్ పీకలా విసిరి పారెయ్యాలిగాని, ఇటివంటి ఆడదానితో జీవితాన్ని పంచుకోవాలనుకోవడం బుద్ధి తక్కువ పని. పెళ్లంటే నూరేళ్లపంట, బాగా ఆలోచించు. ఈ తరం అమ్మాయిలు చాలా తెలివి మీరిపోయారు. మీ ఇద్దరు స్నేహం పబ్బులతో, డేటింగులతో, సిన్మాలతో, షికార్లతో ముడిపడినంత మాత్రాన మించి పోయిందేం లేదు. ఇప్పటికైనా మీ పరిచయం కట్ చేసిపారేయ్! ఆకర్షణ వేరు, కోరిక వేరు, ప్రేమవేరు. పెళ్లాడే ముందు వీటి గురించి బాగా ఆలోచిస్తే మంచిదని నా సలహా! ఆ తర్వాత నీ ఇష్టం. అప్పుడు చేతులు కాలాయని ఆకులు పట్టుకున్నా ప్రయోజనం ఉండదు. ఆలోచించుకో బాగా....నే వెళున్నా" అని పోబోయాడు నీలాచలం.

అదే సమయంలో అటుగా వెళ్తూ పంచాగ్ని మూర్తి నిరీక్షణరావుని చూసి విష్ చేసాడు. ఆలస్యం చెయ్యకుండా చెయ్యి ఊపుతూ "హలో! నిరీక్షణ్ ఎవరి కోసం ఈ నిరీక్షణ" అంటూ ఆయనెవరని నీలాచలం గురించి కనుసైగ చేస్తూ మాటలేని మౌనంతో ప్రశ్నను సంధించాడు. నిరీక్షణరావు వెంటనే స్పందింలేదు. కొద్దిసేపు నీలాచలం వచ్చిన వ్యక్తినే చూస్తూ ''ఇతగాడిని ఎక్కడో చూసినట్లు జ్ఞాపకం'' అన్నాడు అనుమానంగా, నిరీక్షణరావు ఆలోచించకుండా "ఇతను మన (పేకల్,టీ) క్లబ్బులో పనిచేసి అటెండర్ కాదూ" అమ్మ వీడి కటింగ్స్ పాడుగానూ! పెద్ద ఆఫీసర్ అమ్మా మొగుడిలాగ టక్, పూటకో రకం డ్రస్సు మార్చుకు ని పగటి వేషగాడు అసలు వీడి జీతం ఏ మాత్రం ఉంటుందయ్యా నీలాచలం అని అడిగాడు. నిరీక్షణరావు పంచాగ్నిమూర్తి గురించి ఏమ్మాట్లాడాల్లో తెలీక "నువ్వు మరీ అంత నిర్దిష్టంగా అడిగితే మూడు నాలుగు వేలు మించి ఉండకపోవచ్చు. అయినా వీడో టిప్పు సూల్తాన్‌లే! ఈ పాటికి నీకితని విషయం అర్థమయ్యిండాలి" అన్నాడు. నీలాచలం యుమీన్ ఇతగాడు క్లబ్బు

మెంబర్ల దగ్గర టిప్పు తీసుకుని బ్రతికే ప్రాణన్నమాట. బాగానే వుంది. కాని వట్టి " టిప్పు" లేకుండా ఏదైనా తార్పుడు వ్యాపారం కూడా సైడ్ బిజినెస్‌గా చేస్తూ వుంటాడా! అని అనుమానంగా ప్రశ్నించాడు. నిరీక్షణరావు అతడికి నీమాటలు వినిపిస్తాయన్నట్టు, నొచ్చుకుంటాడేమోనన్నట్టు నీలాచలం చెయ్యి నొక్కుతూ "నీలాచలం నెమ్మదిగా మాట్లాడు దయచేసి. వాడికి ఈ ఊళ్లో గల బిగ్‌షాట్స్ అందరితోను సన్నిహిత సంబంధాలున్నాయి. క్లబ్బుకొచ్చే ఎందరి తెరవెనుక భాగోతాలో అతనికి తెలుసు. ముందు ఆ టాపిక్ డైవర్ట్ చెయ్యి బాగుండదు" అని వత్తిడి చేసాడు నిరీక్షణరావు.

పంచాగ్నిమూర్తి తానింక బయల్దేరుతున్నట్లుగా "గురూజీ! మా మేడమ్ డయనా గారింటికి వెళ్తున్నా! వాళ్లమ్మాయికి ఎంగేజ్‌మెంట్ జరగబోతున్నది రమ్మంటే వెడుతున్నా!" అన్నాడు. అంటే ఎలిజిబెత్ పెళ్లా! ఎప్పుడట అని నిరీక్షణరావు అతనిని అడిగాడు లవ్ మేరేజ్‌లెండి... ఎప్పుడన్నది ఇవ్వాళ డిసైడ్ చేస్తారు. పెళ్లికి రావాలనుకుంటే మీలాంటి వారు వెడ్డింగ్ కార్డు వచ్చాక నేను దగ్గరవుండి మీకోటి పోస్ట్ చేస్తాను. అప్పుడు డైరక్టుగా చర్చికి గానీ, లేక రిసెప్షన్‌కి గాని మీరు గిఫ్ట్‌తో బాటు రావచ్చు. ఎలాగూ మీరు మా క్లబ్బు మెంబరే అన్నాడు వెళ్తూ.

వాలిద్దరూ నిల్చుని మాట్లాడుకుంటున్న రోడ్డుకి ఎదురుగావున్న ఇంట్లోంచి కుక్క అదే పనిగా మొరగసాగింది. చిర్రెత్తుకొచ్చి నిరీక్షణరావు "బ్రదరూ మళ్ళీ కలుద్దాం మనం, నాకు బజార్లో పనుంది" అన్నాడు తాను వెళ్తున్నట్లు నీలాచలం. "సోదరా ఆ అమ్మాయిది ఏ కులం, ప్రేమామతమూ" అంటూ ప్రశ్నించాడు. "ఇంకా నీ కులాల గోల, మతాల గోల ఆపుతావా! అవన్నీ ఇప్పుడే కొద్దిమందో పట్టించుకుంటున్నారు" అంటూ గోణిగాడు నిరీక్షణరావు. "ఇప్పుడు నీ మూడ్ మారినట్టుంది. పోన్లే! మరోసారి కులుద్దాం! తాను మునిగింది గంగ, తావలచింది రంభ అన్నట్లున్నాయి ఈ రోజుల్లో పుట్టే ప్రేమలు" అన్నాడు నీలాచలం.

''థ్యాంక్స్ ఫర్ యువర్ ఏడ్వైజ్'' అంటూ తన దారిన తాను నిరీక్షణరావు వెళ్లిపోవడంతో నీలాచలం కూడా తమ ఇంటి దారి పట్టక తప్పలేదు.

ఒక సీరియల్ నిర్మిస్తూ షూటింగ్ జరిపే నిమిత్తం మీ ఊరు కొందరు అమ్మాయిలు రావడమేవిటి? డాన్స్ డైరక్టర్ ఒకపాటకు నృత్యం కంపోజ్ చేస్తుండగా పదిమంది అమ్మాయిల్ని నువ్వు చూడటమేవిటి? వాళ్లలో ఒక అమ్మాయి నీకు నచ్చడమేవిటి... ఇష్టపడిపోవడమేవిటి! పెళ్లంటూ చేసుకుంటే తననే చేసుకుంటాననడ మేమిటి ? ఆ గుంపులో గోవిందమ్మ ఎవరో?! ఏవిటో తెలుసుకోకుండా మొన్న నువ్వన్నట్లు కులం, మతం పట్టింపు లెక్కడికిపోయాయి ఇప్పుడు అంటూ చిరాకుపడ్డాడు సిద్దప్పరాయుడు. ఆ అమ్మాయి చిన్నాన్నా! దీక్షిసేథ్‌లా ఉందనుకో అని ఊరిపోతూ నిరీక్షణరావు అనడంతో నవ్వకుండా ఉండలేక పోయాడు సిద్ధప్ప రాయుడు.

# 22. ఇంటిపేరు తంటా...

సుబ్బారావు రచనా వ్యాసంగం నాలుగు కవితలూ,ఎనిమిది వ్యాసాల్లా దినదిన ప్రవర్థమానమై ఆఘోరిస్తోంది. రాసిన ప్రతీ చెత్త కవితా అచ్చుకు నోచుకోకుండా తిరిగి రిప్లై కవర్లో పంపినంత వేగంగా చక్కా వచ్చేస్తోంది. వ్యాసాలు సంఖ్యాపరంగా ఎక్కువగా రాస్తున్నందు వల్ల ఒకటీ ఆరా పేజీలు నింపుకోవడానికన్నట్లు యోగ్యమైనవి, మంచివి రాక కొన్ని చిన్న చిన్న పత్రికల్లో ప్రచురితాలవుతున్నాయి. కనీసం ఆ విధంగానన్నా తనని ప్రోత్సాహిస్తున్న సంపాదకులకు మర్యాద పూర్వకంగా సుబ్బారావ్ సెల్‌పోన్ ద్వారా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాడు. కవిత్వం రాసి రాసి హైదరాబాద్‌లో స్లమ్ ఏరియాలో పెంటకుప్ప మాదిరిగా ఇంట్లో ఎక్కడ పడితే అక్కడ కాగితాలు గుట్టలుగా పేరుకుపోతున్నాయి.

వాళ్ళావిడికి చిర్రెత్తుకొచ్చి వంటింటి గూట్లో, గదుల్లోని ఆల్మైరాల్లో, బెడ్‌రూమ్ టీపాయ్ మీదా, డ్రస్సింగ్ టేబుల్ ముందు, డ్రాయింగ్ రూములో, వరండాలో, ఆఖరికి బాత్రూమ్‌లో కనిపిస్తున్న భర్త కవిత్వం రాసిన కాగితం కట్టల్ని పోగు చేసింది. ఓపిగ్గా కొన్ని చదివింది. బుర్ర ఖారాబై కోపంతో చించేసి, పెరట్లో వాటి మీద కిరోసిన్ పోసి అగ్గిపుల్ల గీసింది. ఆఫీసు నుండి ఆ రోజు బాస్‌తో తిట్లు తిని ప్రక్క సీట్లో వున్న కొలీగ్స్ శాపనార్థాలు భరించి కూలబడ్డాడు. సిగరెట్ వెలిగించి రెండు దమ్ములు లాగాడు. అప్పుడే సెల్ రింగైతే ఎత్తాడు.

“ఉరేయ్! వేధవాయ్...అప్పికట్ల సుబ్బారావ్! నీకేం మాయరోగం వచ్చి చచ్చిందని ఆఫీసులో నువ్వు తినవు, మమ్మల్ని పైసా తిననివ్వవు. మా నోటిదగ్గరకొచ్చిన కూడు నువ్విలా తినకుండా పడగొడితే నువ్వు కవివి కాదు గదా! కనీసం రచయితగా కూడా పేరు సంపాదించజాలవు. నీయమ్మా కడుపు మాడ నీకిదే మాశాపం” అనితిట్టి పోసాడు. ఆ తిట్లు కొలీగ్ సర్వభక్ష స్వామివి. ఏంచేస్తాడు. సుబ్బారావు మిన్నకుండిపోయాడు. వాళ్ల సెక్షన్‌లో రాంపండుకి కూడా సుబ్బు అంటే పిచ్చికోపం.

లేచి వెళ్ళి బెడ్రూమ్‌లో ప్రొద్దున ఆఫీసుకెళ్తూ రాస్తూ వదిలేసిన కవిత కోసం ఎంత వెదికినా కనిపించలేదు. పెరట్లో వున్న బాత్‌రూమ్‌లోకి వెళ్ళి తిరిగొస్తూ వుంటే కాగితాలు కాలిన వాసన సుబ్బు ముక్కుపుటాలకి తాకింది. ముక్కు ఎగరేస్తూ ఇదేవిటి యివన్నీ నేను కవిత్వం రాసిన కాగితాల్లాగున్నాయే అనుకున్నాడు. గుండెలు బాదుకుంటూ గట్టిగా కొంపలు అంటుకున్నట్టుగా ఒక్క గావుకేక పెట్టాడు.

అంతితిటితో ఆగకుండా "ఉసేయ్ పాతకీ! నా కవిత్వాన్ని అవమానించే నిరక్షరకుక్షీ! పంది కొక్కుకేం తెలుసు పటిక బెల్లం రుచి అన్నట్టు నా కవితా సంపదనంతా కాల్చి బుగ్గి చేసావా దుష్టురాలా! నా ఆత్మలోంచి తన్ను కొచ్చిన అక్షరామృతాన్ని బూడిదలో పోసావా! అలా చెయ్యడానికి నీకు చేతులెలా గొచ్చాయే!" అంటూ సుబ్బారావు అంగలార్చాడు.

వంట గదిలో గ్యాస్ స్టౌ మీద మరిగిన పప్పు చారుకు పోపు పెట్టి తాలింపులో పోస్తున్న సుబ్బారావు శ్రీమతి లంఖిణీకుమారి గాబరాపడి కొద్దిగా చేతి మీద వంపుకుంది. చేతి మీద బొబ్బలెక్కకుండా బర్నాల్ రాసుకుంటూ భర్త దగ్గరకొచ్చింది. చెయ్యి కాలిన చోట ఊదుకుంటూ.

"ఎందుకలా గొడ్డుటావులా ఆరుస్తారు. పక్క వాళ్ళేవరైనా వింటే జడుసుకుంటారు. మనింట్లో జరగరానిదేదో జరగుతుందని పరుగెట్టుకురాగలరు. మీ పనికి మాలిన కవిత్వం కాగితాల బొత్తుల్ని తగల బెట్టినందుంకా ఈ కాకిగోల. అందుకే అయ్యుంటుందిలెండి" అంది లంఖిణీకుమారి.

అభ్యుదయ కవి, అభినవ 'వ్యాసు'డైన (అర్థం లెండి) సుబ్బారావుకి సహనం నశించి పోయింది.

"నా రాతలు నీకు పిచ్చి కూతలుగా అనిపించాయా!? అయిపోయింది... అంతా అయిపోయింది. ఎన్ని రాసానో....ఎంత అద్భుతంగా రాసానో అన్నీ కట్టగట్టి బుగ్గిపాలు చేసావు" అంటూ నిరాశానిస్పృహలు ముప్పిరిగొనగా ఏడుపు ముఖం పెట్టేసాడు.

అప్పుడే సుబ్బారావు మావగారు, లంఖిణి తండ్రి తిప్పలయ్యగారు అల్లుణ్ణి కూతుర్ని చూసిపోదామని వచ్చాడు. వస్తూనే డైరెక్టుగా పెరట్లోకి వచ్చి కూతురు అందించిన చెంబెడు నీళ్లతో కాళ్ళు రెండూ శుభ్రంగా కడుక్కున్నాడు. అల్లుణ్ణి పలకరిద్దామని "ఏవిటి సుబ్బారావ్ అయిపోయిందంటున్నావ్! కొంపదీసి నువ్వు మీ ఆఫీసులో నువ్వు తినకుండా మిగిలిన వాళ్ళను తిననివ్వడంలేదని అంతా ఏకమై నీ ఉద్యోగానికి ఎసరు గాని పెట్టేస్తారా...?! బహుశా అదే జరిగుంటుంది. అయినా ఈ రోజుల్లో లంచం తీసుకోని వాడుచవట. అంతా నీలాగే భ్రబాజమానం భజగోవిందంలా మడి కట్టుకుని కూర్చుంటారేవిటి?! ఇప్పుడు సంసారాన్ని ఎలా నెట్టుకొస్తావు పొరపాటున నా బిడ్డను నాయింటికి పంపిస్తే నేనూరుకోనుగాక ఊరుకోను. అసలే నిన్ను నేను బ్లాకులో ఎక్కువ కట్నం ఇచ్చి కొనుక్కున్నాను. నువ్వెంత బ్లాక్‌గా వున్నా గుణవంతుడవని బోలెడన్ని లంఛనాలిచ్చి పెళ్ళి జరిపించాను. వీటిలో భాగాలే నీ స్కూటర్, టీవీ, వాచీ అన్నీను, అమ్మాయ్ లంఖిణీ కుమారీ! ఇటుపై నీ మొగుణ్ణి నువ్వు ఎలా అదుపులోనే పెడతావో, లేక మరో ఉద్యోగం చేయిస్తావో ఆలోచించుకో" అంటూ నానా గలటా చేశాడు తిప్పలయ్య.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Tea+Break+Kathalu**

* * *